పత్రికాప్రకటన కాకినాడ ఆగష్టు 30, 2019.

గ్రామ, వార్డు సచివాలయాల నియామకాల వ్రాత పరీక్షలకు సర్వం సిద్ధం.
ఆర్.టి.సి. రోజు వారీ సర్వీసుకు అదనంగా 64 ప్రత్యేక సర్వీసు బస్సులు.
సుదూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు ప్రత్యేక వసతులు.
పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు.
481 పరీక్ష కేంద్రాల్లో వ్రాయనున్న 2,06,211 మంది అభ్యర్థులు
ప్రతిభ ఆధారంగానే ఎంపిక, మధ్యవర్తులను నమ్మొద్దు-

—జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ.

జిల్లాలో గ్రామ సచివాలయం ఉద్యోగాలకు పరీక్ష రాసే అభ్యర్థులకు వారి ప్రయాణ సౌకర్యార్థం ఆర్.టి.సి. రోజు వారీ నిర్వహిస్తున్న 443 సర్వీసులకు అదనంగా 64 ప్రత్యేక సర్వీసు బస్సులను ఏర్పాటు చేస్తున్నామని జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. వ్రాత పరీక్షల ఏర్పాట్ల పై శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాయింట్ కలక్టరు మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు ఎక్స్‌ప్రెస్‌బస్సులలో కూడా సాధారణ సర్వీసు బస్సులు మాదిరిగా అన్ని స్టాపులలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను అనుమతిస్తున్నామన్నారు. 64 ప్రత్యేక సర్వీస్ బస్సుల రూట్‌లను డిపోల వారీగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఆర్‌డిఓలకు ఇప్పటికే సమాచారం అందించడం జరిగిందన్నారు. సుదూర ప్రాంతాలలో పరీక్షా కేంద్రాలు కేటాయించిన అభ్యర్థులకు ఆయా మండల కేంద్రాలలో ముఖ్యంగా అమలాపురం, కూనవరం, నెల్లిపాక, మారేడుమిల్లి, విఆర్ పురంలలో ఒక రోజు ముందుగానే ఈ సర్వీసులను సిద్ధం చేస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుండి పరీక్షలు వ్రాయడానికి వచ్చే అభ్యర్థుల కోసం సేవా సంస్థల సహకారంతో ఉచిత బస ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో మొట్ట మొదటి సారిగా 481 సెంటర్లలో 2,06,211మంది అభ్యర్థులకు వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, వీరిలో సెప్టెంబరు 1వ తేదీ ఉదయం 1.25లక్షల మంది, మధ్యాహ్నం 30వేల మంది హాజరౌతున్నారని తెలిపారు. ఈ పరీక్షలను పారదర్శకతతో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నియామకం ఈ వ్రాత పరీక్షల ఆధారంగా ప్రతిభను అనుసరించి ఎంపిక జరుగుతుందని, అభ్యర్థులు ఎవరూ మధ్యవర్తులను అనుసరించవద్దని జాయింట్ కలక్టర్ సూచించారు. ఈ పరీక్షల నిర్వహణ కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహిస్తామని, పరీక్షలు వ్రాసే ఓఎమ్ఆర్ షీట్‌లలో అభ్యర్థుల పేర్లు, పరీక్ష కేంద్రాలు నమోదై ఉంటాయన్నారు. ఈ పరీక్షలు జిల్లాలో సెప్టెంబరు 1, 3, 4, 6, 8 తేదిల్లో నిర్వహిస్తామని ఈ పరీక్షల నిర్వహణకు 10వేల మంది సిబ్బంది నియమించినట్లు జాయింట్ కలక్టరు తెలిపారు. వీరిలో 37మంది ప్రత్యేకాధికారులతో ఫ్లైయింగ్ స్కాడ్, 102మంది రూట్ అధికారులు, 481 సెంటర్ ప్రత్యేకాధికారులు, 657 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అదనపు చీఫ్ సూపరెంటెండెంట్లు, వెన్యూ కోఆర్డినేటర్లు 257మంది హాలు సూపరింటెండెంట్లు 1667మంది, 6226 ఇన్విజలేటర్లు నియమించామన్నారు. పరీక్షా కేంద్రాలు వద్ద సెక్షన్ 144 అమల్లో ఉటుందని, పరీక్షలు నిర్వహించే రోజులు జెరాక్సు సెంటర్లు మూసి వేస్తారని జాయింట్ కలక్టరు తెలిపారు. పరీక్షా సమయానికి ఒక్కగంటముందుగా అభ్యర్థులు హాజరు కావల్సి ఉంటుందని, ఒక్క నిముషం ఆలస్యమైనా లోపలికి అమమతించరని జాయింట్ కలక్టరు తెలిపారు. పరీక్ష కేంద్రాలను సులువుగా గుర్తించడానికి సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు రాసే అభ్యర్థులతో పాటు వారి హాల్ టికెట్టు, ఐ.డి కార్డు, పాన్ కార్డు మాత్రమే అనుమతిస్తారని, మరే ఇతర వస్తువులు అనుమతించరన్నారు. పరీక్షలు నిర్వహణపై సోషల్ మీడియా ఎటువంటి దుష్ ప్రచారాలు, వదంతులు వచ్చినా నమ్మవద్దని, అటువంటి వదంతులను సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలక్టరు హెచ్చరించారు.

దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు :- సెప్టెంబరు 1వ తేదీ పరీక్ష రాసే వారిలో 2532 మంది దివ్యాంగులు ఉన్నారని వీరిలో 118 మందికి పరీక్షలు రాయడం కోసం సహాయకులను అనుమతించడంతో బాటు వారికి 50 నిమిషాలు అదనపు సమయం కూడా కేటాయిస్తారన్నారు. మిగిలిన దివ్యాంగుల్లో అవసరమైన వారికి ట్రై సైకిళ్లు ఏర్పాటు చేస్తున్నమన్నారు.

కమాండ్ కంట్రోలు రూం ఏర్పాటు:-

ఈ పరీక్షల నిర్వహణ కోసం కాకినాడ జిల్లా పరిషత్‌లో కమాండ్ కంట్రోల్ సెంటరు ఏర్పాటు చేసామని, విటితో పాటు పరీక్షా కేంద్రాల ఏర్పాటులో అభ్యర్థులకు సందేహాలు ఉంటే కాకినాడ, రామచంద్రపురం డివిజన్లు 9640513 888, అమలాపురం, పెద్దాపురం డివిజన్లు 9390980811, రాజమహేంద్రవరం, రంపచోడవరం, ఎటపాక డివిజన్లు 9346682055 కాల్ సెంటర్ నెంబర్లు ను సంప్రదించాలని జాయింట్ కలక్టరు సూచించారు. అదే విధంగా పరీక్షల నిర్వహణ సిబ్బంది 9346837255

నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

**వసతి కేంద్రాలు : రాజమహేంద్రవరం**

1. బొమ్మన రామచంద్రరావు కళ్యాణ మండపం, ఇస్కాన్ టెంపుల్ దగ్గర.
2. కృష్ణసాయి కళ్యాణ మండపం , పేపరు మిల్లు ఎదురుగా.
3. రజక కళ్యాణ మండపం 3వ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర.
4. ఉమారామలింగేశ్వర కళ్యాణ మండపం జాంపేట.
5. కళ్యాణ మండపం వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, ఎవి అప్పారావు రోడ్డు.
6. గంటా గని రామ్ కళ్యాణ మండపం, మున్సిపర్ కార్పొరేషన్ స్టేడియం గ్రౌండ్ వెనుక.
7. గేదెల నూకరాజు కళ్యాణ మండపం ఆల్కాట్ గార్డెన్స్.

**వసతి కేంద్రాలు : కాకినాడ.**

1. అంబేద్కర్ భవనం, పాతబస్టాండ్ వద్ద ( పురుషులకు ).
2. జిల్లా పరిషత్ కళ్యాణ మండపం, రామారావుపేట( స్త్రీలకు )
3. శ్రీ శక్తి భవన్ , కృష్ణనగర్ , శారదాదేవి గుడి వెనుక
4. మున్సిపల్ ఎప్లాయిస్ మీటింగ్ హాల్, మున్సిపల్ కార్పొరేషన్ దగ్గర.
5. మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాలు, ముగ్గుపేట, జగన్నాథపురం.
6. మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాలు, పగోడే స్కూల్.
7. మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాలు గైగోలుపాడు.
8. యుటిఎఫ్ భవనము, ఇంద్రపాలెం వంతెన అంబేద్కర్ బొమ్మవద్ద.
9. పిల్లి అనంతలక్ష్మి సత్యన్నారాయణ మూర్తి కళ్యాణ మండపం, ముసలమ్మగుడి ప్రక్కన ఇంద్రపాలెం.

**వసతి కేంద్రాలు : అడ్డతీగల**

1 . యూత్ ట్రైనింగ్ సెంటర్, ఐటిడిఏ క్వార్టర్స్ వద్ద వసతి సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నట్లు జేసి తెలిపారు.

పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులు పరీక్షా కేంద్రమునకు వెళ్ళుటకు వారిసకి ప్రధాన కూడళ్ళలో సహా కేంద్రాదలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారుల. ముఖ్యంగా కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురంలలో ప్రధాన బస్ స్టాప్ లలో మున్సిపల్ అధికారులు వారి సిబ్బందితో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయన్నారు.

ఈ విలేఖర్ల సమావేశంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జెడ్పి సిఇఓ ఎమ్.జ్యోతి, సమాచార శాఖ డిడిఎం.ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)